# గమ్యస్థానం

రచన:
శ్రీ పి. శ్రీనివాసరావు బి.ఎ.

సముద్రం అంతా అల్లకల్లోలంగా వుంది. పెనుగాలి చెలరేగి హోరుమంటోంది...తరంగాలు మనిషెత్తు లేచి క్రిందబడుతున్నాయి, స్వాతంత్ర్యంకోసం ఆవేశంతో పరవళ్ళుత్రొక్కి ఒక్కమారుగా చల్లబడే బానిసల్లాగా...గాలిలో వింత వికారధ్వనులు వినవస్తున్నై...అలలతోపాటు మత్స్యాలుకూడా పైకెగిరి మళ్ళీ నీటిమీదపడుతున్నాయ్. పాలకుల ఆజ్ఞలననుసరించి వాళ్ళభటులు పీడితప్రజలను హింసించినట్లుగా హింసిస్తోంది ఆ పెనుగాలి, సాగరంలోని జీవుల్ని, జలంమీద తిరుగాడే జీవుల్ని...

ఈ భయానక వాతావరణంలో, సాగరంమధ్య రెండు చిన్నపడవలు ఆ పెనుగాలినుండి విమోచనం బొంది, గమ్యస్థానం శీఘ్రంగా జేరాలని, తీవ్రంగా పెనగులాడుతూన్నై......

అందులో ఒక పడవమీద పాడ్యమినాటి చంద్రవంక, ఒక నక్షత్రం చిత్రింపబడివున్నాయి. పడవ నడిపేవాళ్ళందరూ షేర్వాణీలు, బిగుతు పైజమాలు, యెర్రటోపీలు, ధరించున్నారు. అందులో చాలామందికి గాలికి నాట్యమాడే దీర్ఘమైన గడ్డాలున్నాయి. ఆ పడవలోని వాళ్ళందరిమీద యాజమాన్యంవహించిన వ్యక్తి కొద్దిగా వయసుమళ్ళినవాడిలా వున్నాడు. సన్నగా, పొడుగ్గా వున్నాడు. తక్కినవాళ్ళమల్లెగాక యితడుమాత్రం చక్కటి బాదంరంగు సిల్కుసూటు, నల్లటి టోపీ ధరించివున్నాడు...మరీ సన్నంగా వుండటంచేత, ఆ పెనుగాలికి యెక్కడ కొట్టుకపోతాడో అనే శంకతో, ఆ నావలోనివాళ్ళతన్ని, బలమైన త్రాళ్ళతో (అటుయిటు పచారుచేయడానికి కనువుగ వుండేటట్లే) పడవలోని స్తంబాలకు కట్టివేశారు. అందరు మోకాళ్ళమీదకూర్చొని దేవుణ్ణి ప్రార్థిస్తూవుంటే, యితనుమాత్రం నిశ్చింతగా సిగరెట్ కాలుస్తున్నారు.

ఇక రెండోపడవలోని వాళ్ళంతా, తలపాగాలు, ధోవతులు ధరించి బొట్టుపెట్టుకొనున్నారు. అపడవ అధిపతి, యింకా యిద్దరు, చాలచురుగ్గా, అటుయిటు తిరుగుతున్నారు. నావ యజమానిమాత్రం కంఠంనుంచి, బొత్తాములున్న కోటు, ఒకధోవతి, వేసుకొని, గుండ్రనిటోపి పెట్టుకొనున్నాడు...కళ్లకు అద్దాలున్నాయి. రెండోమనిషి షేర్వాణీ, బిగుతు పైజమా వేసుకొన్నాడు. తెల్లటి పొడుగాటిగడ్డం. ఇతనికూడా కళ్ళద్దాలున్నాయ్. బారీ విగ్రహం. మొదటిపడవలోనివాళ్ళకీ, యితనికీ వున్న భేదం, అతనికున్న గుండ్రటిటోపీయే. మూడో వ్యక్తి బొద్దుగావున్నాడు...బట్టతల, బుర్రమీసాలు...యజమానిలాంటి కోటు, ధోవతి, వుత్తరీయం, ఇదీ అతనివేషం.

రెండు పడవలమధ్య తీవ్రస్పర్థ ప్రారంభమైంది. రెండుపడవల అధిపతులు లేచినిలుచున్నారు. రెండవపడవ అధిపతి మొదటి పడవవాళ్ళనిచూచి గర్జించాడు: ''మీరు మాకంటె సంఖ్యలో తక్కువ. మాతో యేలాటిసంబంధంలేని, మీరువచ్చి, మామీద అధికారం చలాయించాలంటే వీలవుతుందా? చూడండి మా అఖండ ప్రతిభ! గమ్యస్థానంచేరి, మిమ్మల్ని తరిమివేస్తాం'' అని.

మొదటి పడవ యజమాని అందుకు ప్రత్యుత్తరంగా యిలా గర్జించాడు: ''మీ అఖండప్రతిభను మేం ఖండిస్తాం. మా సంఖ్య తక్కువగావున్నదని మమ్మల్ని, అణగద్రొక్కి అన్యాయంచేయాలంటే మేమూరకుంటామా! గమ్యస్థానంచేరనీ, మాప్రతాసం రుచిచూపిస్తాం!''

వీరిద్దరూ యిలా ప్రగల్భాలు కొడుతున్నారు. తమ సహచరుల్లో పౌరుషం వుత్తేజింపజేసే పలుకులతో, వుత్సాహంతో ముందుకుసాగమని ఉద్బోధిస్తున్నారా నాయకులు. ఆవేశంతో పడవలోని వాళ్ళు తెడ్లను వడివడిగా వేస్తున్నారు. అకస్మాత్తుగ

ఒక వుత్తుంగతరంగంవచ్చి యీ రెండు పడవల్ని తబ్బిబ్బుపరచేది. ఆ సమయాల్లో పడవల్లోని జనం గమ్యస్థానంజేరే ఆశ వదలుకొనేవారు. అంత ఆశ వదలుకొన్నా పరస్పరసహాయంతో తోడ్పాటుతో, గమ్యస్థానం చేరాలని ఒక్కరికీలేదు. కారు మేఘాలు కమ్ముకొంటున్నాయి. గాలితీవ్రత యేమీ తగ్గలా. అలాగే ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకొని, ప్రయాసతో, ముందుకు సాగుతూన్నారు. పరస్పర ఘూషణ గావించుకొంటున్నారు. గమ్యస్థానంజేరి తమ బలాబలాలు పరీక్షించికోడానికి సిద్ధంగా ఉన్నారు.

"మీ అత్యాచారాలనుండి తప్పించుకొని, గమ్యస్థానంజేరి, పవిత్రస్థానం నెలకొల్పుతాం చూడు" అంటారు మొదటిపడవలోనివాళ్లు.


## మదనకామేశ్వర లేహ్యము




బలవర్థకమయినది. మేహము నిక్కాక, నిస్సత్తువ, శుక్లనష్టము, అతిమూత్రము, మొదలగు వాటిని హరించి, మిక్కిలి బలమును, వీర్యవృద్ధిని, భోగశక్తిని కలిగించుటలో అప్రతిహతమయినది.

2 డబ్బీలు చాలును.

20 తులముల డబ్బీ రు. 2-0-0

## రోజాపుష్ప లేహ్యము

మధురమయినది. మలబద్ధకమును ఖండించుటలో అమోఘమైనది. అజీర్ణము, గర్భవాయువు, మూలవ్యాధి, మొదలగు వాటిని హరించి కొలవిరేచనమును చక్కగా కలిగించును.

15 తు॥ డబ్బీ రు. 1-0-0 వి. పి. చార్జి ప్రత్యేకము.

అన్ని ఔషధముల క్యాట్లాగు ఉచితం.


పి. సి. ఎ. అండు కంపెనీ,

ఆయుర్వేదసమాజం-పెరిదేపి, నెల్లూరుజిల్లా.


"మీరు కలయికంటేమాత్రం అవి నిజమౌతాయా? మీరు గమ్యస్థానం చేరగలుగుతారా అసలు? మేం మీకంటె ముందుగా గమ్యస్థానంజేరి, అచ్చట ప్రదేశాన్ని అఖండప్రభావంతగా జేస్తాం!" అంటారు రెండోనావలోనివాళ్ళు. రెండుపడవల నాయకులు పౌరుషసూచకంగా మీసాలు మెలివేయబోయారు. పాపం వాళ్ళకు మీసాల్లేవు...ఛట్! అని పెడవిగరచి ముఖాలు ప్రక్కకు త్రిప్పుకొన్నారు...రెండుపడవల్లో మొండిఘటాలు కాని కొలదిమందిమాత్రం తమ నౌకల్లోనివాళ్ళం యేకమై, సులభంగా గమ్యస్థానంజేరితే, బాగుంటుందని తలపోశారు. కానీ తమనాయకులు, వాళ్ళ కంఠాల్లో వూపిరున్నంతవరకు అలాంటికార్యం ఆచరణలోపెట్టరని అనుకొని నిస్పృహజెందారు. అలా సముద్రగర్భంలో లీనమవడానికైనా సంతోషిస్తారుగానీ, యేకమవడంమాత్రం ఒప్పుకోరు ఆనాయకులు... తామేకమైతే ఆ పెనుగాలిని సులభంగా జయించి, గమ్యస్థానం త్రుటిలో జేరొచ్చనేవిషయం వాళ్ళకు స్ఫురించలా...అలలతోపాటు పైకి క్రిందికీ ఆడుతూ సాగుతున్నాయి ఆ పడవలు.........తీరం కనుచూపుమేరలోవుంది !! అందరూ ఒక్కమారుగా ఉత్సాహభరితులయ్యారు... వడివడిగా తెడ్లువేస్తున్నారు...తీవ్రంగా ముందుకు పరికించారు. హతాశులయ్యారు...వుత్సాహమంతా మాయమైంది...తీరానికి అతిసమీపంగా ఓనావ!! తమకంటె ముందుగా ఆ నావ అక్కడికెలా వెళ్ళగలిగిందా అని చకితులయారు...రెండునావలు కొద్దిగా ముందుకు సాగాయి. ఆనావ ఆకారం స్ఫుటంగా కనుపిస్తువుంది. నారింజ, తెలుపు, ఆకుపచ్చ, రంగులువేసివున్నాయ్ ఆనావకు...అందులోవాళ్ళంతా తెల్లటిబట్టలు, తెల్లటిటోపీలు ధరించివున్నారు. కొంతమంది రాట్నాలు తిప్పుతున్నారు. ఒక గావంచమాత్రం కట్టుకొన్న ఒక బక్క పలుచటి ముసలాయన, ఆపడవలోని వాళ్లందరినీ వుత్సాహపరుస్తున్నాడు. తలమీద టోపీలేదు. చిన్న పిలకమాత్రం వుంది. వెనకనున్న యీ రెండు పడవలవాళ్లనీ

రమ్మని మందహాసంతో చేతులూపుతున్నాడు కానీ యీరెండు పడవలవాళ్ళు క్రోధంతో వెనక్కుతిరిగారు...ఆశ్చర్యం! వెనకింకోపడవ! ఇంతవరకూలేని యీపడవ యెక్కడనుంచి వచ్చిందా అని విభ్రాంతులయ్యారు. ఆ పడవఅంతా రక్తవర్ణం...ముందు సుత్తీ కొడవలి వేసివున్నాయి. రేగినదుబ్బులాంటి జుట్టు, కళ్ళద్దాలు, నిక్కరుతోవున్న పొట్టివ్యక్తి--నాయకుడేమో—యేవో నినాదాలు అరుస్తున్నాడు. మిగతావాళ్ళతన్ని అనుసరిస్తున్నారు. పడవనడిపే వాళ్ల వెనక కొంతమంది తెల్లవాళ్ళు సూట్లతో వున్నారు. వారుకూడ తెడ్లువేయడంలో సహాయపడుతున్నారు. ఆ పొట్టివ్యక్తి వాళ్ళను చాటుగా దాక్కోమని సంజ్ఞచేస్తున్నాడు. వాళ్ళు తమముందు వెళ్తున్న రెండు పడవలవాళ్లని తమనుకూడా అనుసరింపనివ్వండన్నట్టుగా చేతులు ఆడిస్తున్నారు.

"ఇప్పుడువచ్చారో లేదో మీరు మమ్మల్ని అధిగమించుతారా? మీరు మాకు తోడ్పడేవాళ్ళా? మీ బూటకనటనంతా మాకు తెలుసులే!'' అన్నారు ఆరెండు నావల్లోనివాళ్లు...ఇంతలోకే ఆ తెల్లటోపీల వాళ్ళపడవ గమ్యస్థానంచేరింది...ఆపడవ నాయకుడు రెండుపడవలవాళ్ళ నాహ్వానిస్తున్నాడు. ఒకవైపు అసూయ, రెండోవైపు రెండోపడవను అధిగమించాలనే ఆతురతతో ఆరెండు పడవలవాళ్లు పరవళ్లు తొక్కుతున్నారు. ఇంతలోకే ఓ భీకరమైన తరంగం చాలాయెత్తు లేచింది... రెండుపడవలు బోల్తాకొట్టాయి...హాహాకారాలు, ఆర్తనాదాలు మూడో పడవ నేదో తిమింగలం అమాంతంగా బోల్తాకొట్టించింది. మళ్ళీ హాహాకారాలు, ఆర్తనాదాలు...చాలమంది మునిగిపోయారు...ఈతవచ్చినవాళ్లను తిమింగిలం వెంబడించింది. వాళ్ళు ప్రాణభీతితో యేమీ తోచక, తీరముఖంగాపోక, అడ్డుత్రోవబట్టారు... అప్పటికీ పరస్పర సహకార బుద్ధికలవాళ్లలో... గమ్యస్థానంచేరినవాళ్ళు, యిదిమాచి, తగినశిక్ష అనుకుంటూ ముందుకు సాగిపోయారు...

తగ్గింపుధర!

Original Price for 4 Jewels Rs. 10/-
Sale Price .... .... Rs. 5-8-0

గోల్డ్ బంగారపు ఆభరణములు!!

మునుపటి వెల 4 ఆభరణములకు రూ. 10-0-0
ప్రస్తుతపు వెల 4 ఆభరణములకు రూ. 5-8-0

ఈ సిల్కుపెట్టెలో చూపియున్న బంగారు ఆభరణములను, స్త్రీలు చూచిన చాలా సంతోషించెదరు. ప్రతిరోజూ వాడినా అసలు బంగారమువలె ప్రకాశించును.

బంగారుగిల్టుకు గ్యారంటీ. చూచినవారు అసలు బంగారమనుకుంటారు. ఇప్పుడు ఎంతోమంది వాడుతున్నారు. పెండ్లి, పండుగదినములలో ధరించడానికి మరీ యోగ్యమైనవి. ఒక సెట్టు (4) ఆభరణములను తెప్పించినయడల మీకే తెలుస్తుంది. 4 ఆభరణములు వెల్‌వెట్ సిల్కుపెట్టె సహితము ఇప్పుడు తగ్గించిన వెల రూ. 5-8-0.

ఆభరణముల వివరములు :—1 జత బంగారు డైమన్ కట్ గాజులు. 1 జత అందమైన లోలకులు, 1 డైమన్ వుంగరము, 1 నెక్‌లెస్ అనే చైను. వీటి వెల మొత్తం రూ. 5-8-0.

వివరములకు :—**G. S. VASAN & CO.,**

2/2, Venkatesamastri Street : : Sowcarpet, Madras.